జన్మభూమి

-వారణాశి భానుమూర్తిరావు

చెన్నాళ్ళకునాకు అప్పిరెడ్డి అంటే రోత బుట్టింది. ఎందుకని అడగరేం? అప్పిరెడ్డిదీ నాదీ ఒక్కటే వయసు. ఒకటే యిస్కూలులో చదివినాము. ఆబోద్దు ఆయప్ప ఎట్లాగుండాడో ఈబోద్దు అట్లాగే వుండాడు. ఏ మాత్రమూ తేడానే లేదాయె. అట్లాగని అప్పి రెడ్డంటే నాకు అసయ్యం లేదు, కోపమూ లేదు. కొంచెం మాటల్లో తేడా వచ్చినాది. అంతే!'

అప్పిరెడ్డిని సిన్నప్పటి నుండి సూస్తానే వుండా! ఆళ్ళమ్మ, ఆళ్ళ నాయన, ఆళ్ళ సెల్లి, ఆళ్ళ తమ్ముడు అంతా నాకు బాగా పరి సయమే! నన్నుగూడా ఆళ్ళింట్లో ఒకటిగానే సూత్తారు. ఇంట్లో పీట ఏసి, యిస్తరాకు వేసి, ఏదో వున్నది పూరిమిండో, పచ్చిపులుసో, వాళ్ళ కయింది నాకూ కడుపునిండా పెడతారు. ఉండే రోజు పెరుగు ఏస్తారు, లేనిరోజు మజ్జిగ నీళ్ళు పోస్తారు. అదంతా మామూలేగదా సేద్యగాళ్ళకు. సేద్యం చేసుకొనే మా బోటోళ్ళకు రోజూ పంచభక్ష పరమాన్నాలు తినాలంటేగాదు గదా? ఇంతకీ నేను సెప్పుకొచ్చేదేమి టంటే అప్పిరెడ్డి యవ్వారం నాకు ఏమాత్రం నచ్చతా వుండలా. మనం సావుకార్లు గాదురా నాయనా, కొంచెం బూమి, పలసాయం మీద బతికే రైతోల్లంరా నాయనా, సంసారం, కుటుంబరము అన్నాక ఏవో ఖర్చులొస్తాయి. దుడ్లుకొన్ని ఎనకేసుకోవాల, ముందు ముందు ఎట్లాగుంటుందో ఏమో అని నెత్తీనోరూ బాదుకోని లబోదిబోమని సెప్పతా వుండా. ఊహూ - ఇంటేగదా. కోపంతో ముక్కులు ఎగ రేస్తాడు. దేవుడి మీద ఒట్టు - నాతో మాట్లాడి సరిగ్గా వారం దినాలు అయితా వుండాది.

అప్పిరెడ్డి ఇట్లాగ ఎందుకు మారిపోయినాడో నా కర్తమయి సావలా.

ఒరేయ్ - సామిరెడ్డీ - నువ్వన్నా సెప్పరా మా పిల్లోడికి. ఇట్లా దుడ్లు ఖర్చులు పెడతా వుంటే తిరపతి గుండు చవరం అయి పోతుంది.

నాకు వరసకు 'మావ' అయినా ఎంకట్రెడ్డి నన్నూ ఒక కొడుకు లాగా పేమగా సూస్తాడు.

'మావా - నేను సెప్పలేదా - అప్పిరెడ్డికి పెళ్ళి సేస్తివి. మనిషి మారిపాయ. అంతకు ముందు దమ్మిడీకి పియ్యతినే వాడు. ఇప్పుడు నూరు రూపాయలైనా లెక్కజేస్తాడా? ఎట్లాబ్బా ఈయప్ప ఇలాగా మారిపోయినాడూ అని'

'ఇదంతా నా కర్మరో సామిరెడ్డి' ఎంకట్రెడ్డి నుదురు కొట్టు కున్నాడు.

'ఎలాగయినా ఈ సంసారాన్ని నిలబెట్టేది నువ్వేరా నాయనా - సామిరెడ్డీ' అన్నాడు పెద్దాయన.

నేనాయనకు దయిర్నం వచనాలు పలకతావుండా బారతంలో ఇదురుడు సెప్పినట్లు.

☆☆☆

అప్పిరెడ్డికి పెళ్ళి అయి ఆరు నెలలయింది. పెళ్ళాం పేరు లచ్చిం దేవి. నిజంగా లచ్చిమిలాగానే వుంటుంది. చామనచాయ, ముకంలో లచ్చిమికల వుట్టె పడతా వుండాది. రెండు పేటల గొలుసు, నల్ల పూసలు, నడినెత్తిన పాపటె, పాపటి మీద కుంకుమ, నుదుటి మీద ఎర్రని బొట్టు, కళ్ళకు కాటుక, మనిషి వయసులో వుండాది గదా - నిగనిగలాడిపోతా వుండాది. గుణంలో సావిత్రి, శీలంలో అరుందతి, అందములో దేవలోకం రంబ, అణుకువ, ఇనయంలో సెంద్రమతి మా లచ్చిందేవి. కానీ ఒక్కటే గుణం నాకు నచ్చలేదు.

అదీ మొగున్ని దెప్పి పొడుస్తా వుండేది. మొగుడు సేద్యం చెయ్యడం ఏమాత్రం ఇష్టం లేదంట. వుజ్జోగం చేసుకోవాలని సెపతా



గ్రాఫిక్స్: భాస్కర్

వుండాది పెళ్ళయిన కాడ్నుంచీ. మెళ్ళో నువ్వు మంగల సూత్రం గాదె కట్టింది - మెడలో వురిత్రాడు కట్టినావని సాధిస్తా వుండాదంట ఈ మధ్య. నాకివన్నీ మా అత్తమ్మ సెప్పినాది. ముక్యంగా లచ్చిందేవిని సుండుపల్లె నుండి పెత్తనం సేసుకొన్నాము. ఆ సుండుపల్లిలో ఆయమ్మ మావ కొడుకు ఎవడో హైదరాబాదులో మంచి ఉద్యోగం సేస్తావుండాడంట. ఆడిమాదిరి హైదరాబాదుకెళ్ళి మంచి ఉద్యోగం సెయ్యాలని ఒకటే పోరు. వాడు రెండు చేతులూ సంపాయిస్తా వుండాడంట. ఎంకట్రెడ్డికి గూడ ఉజ్జోగం ఇప్పిస్తానని సెప్పినా డంట. ఇగ, అదే పట్టుకోని కూసోనింది ఈ పిల్ల - మా యత్త కళ్ళల్లో నీళ్ళు పెట్టుకోని ఈ యిసయమంతా నాకు పూస గ్రుచ్చి

రవీనా కొత్త జంట

అక్షయ్ నెవ్వరూ కదపలేరు లెండి. రవీనా జంటగా కరిష్మా ఉంటేనే రైటు అంటున్నారు జనాలు. మరి 'ఆతిష్' చిత్రం తో వాళ్లిద్దరి మధ్యా వివాదాలు తలెత్తాయే వాటి సంగ తేంటి? అంటే సినిమా జనాలు వారి మధ్య సంబంధాలే కావు, వివాదాలూ అపోహలూ కూడా అట్టే కాలం ఉండవు మరి. అందుకే వీళ్లిద్దరూ 'దీ వాంగీ' చిత్రంలో నటిస్తున్నారు. వీరి జంట ల్లో సంజయ్‌దత్, అజయ్ దేవగన్‌లూ ఉన్నారు. వింటున్నావా కాజోల్!



నట్లు జెప్పతా వుంటే నాకు వొళ్ళంతా తేళ్ళు, మండ్రగబ్బలు పాకి నట్టుంది. తీట గింజలాకు వొళ్ళంతా పూసుకొన్నట్లుంది. నాకు లచ్చిందేవి మీద, ఎంకట్రెడ్డి మీద చాలా కోపం వస్తా వుండాది.

☆ ☆ ☆

ఎంత సెప్పినా ఇనకుండా ఆలుమగలు ఇద్దరూ పయనం కట్టినారు హైదరాబాదుకు. ఎంకట్రెడ్డి కిచ్చిన కట్నం డబ్బుల్లో పది వేల రూపా యలు తీసుకుని బయలుదేరినారు. ఎంకట్రెడ్డి సదివింది పదవ తరగతి మాత్రమే. ఏం ఉద్యోగం దొరుకుతుందోనని నాకేమీ బయం గానే వుంది. అయినా మనకెందుకు - అపశకునం మాటలు మాట్లా డాల? సుబమా అని వాళ్ళిద్దరూ కుపీగా పోతావుంటే మనం అడ్డం సెప్పి పుల్లేస్తే, మనకు కుళ్ళు అనుకొంటారు. పీలేరు కెళితే హైదరా బాదు బస్సు ఐదు గంటలకు కదలుతుంది. నేను, ఎంకట్రెడ్డి మావ, అప్పిరెడ్డి, లచ్చిందేవి ఎద్దుల బండిలో కూసొన్నాము. బండి నేనే తోలతా వుండా. నాలుగు మైళ్ళు బండి బాటలోపోతే పీలేరు వస్తుంది. పీలేటి బస్టాండులో బండికి ఎద్దుల్ని కట్టేసి, సామాన్లంతా కిందికి దించాను. మా వూరోళ్ళు ఇద్దరు, ముగ్గురు ఇస్మయంగా సూస్తా వుండారు. అయినా నిజం సెప్పక తప్పలేదు. ఏదో పనిమీద హైదరాబాదుకు వెళ్ళతా వుండాడులే మా అప్పిరెడ్డి అని సెప్పినాను. బియ్యం మూట, సెనక్కాయలు, మురుకులు, కంది పప్పు, సింతాకు, ప్యాలపిండి, పాశంపప్పు పిండి వంటలన్నీ కట్టించింది మాయత్త.

రెండు టిక్కెట్లు హైదరాబాదుకు కొని ఎక్స్‌ప్రెస్సు బస్సులో కూర్చోబెట్టినాము ఆలుమగలు ఇద్దర్నీ.

'రేయ్ - అప్పిరెడ్డీ, జాగత్తరా - ఎక్స్‌ప్రెస్సు బస్సు. ఎక్కడన్నా పొరబాటున దిగినావో - బస్సెళ్ళిపోతుంది. వూరుగాని వూర్లో కుక్కసావు సస్తావు. బస్టాండులో మీ మామ కొడుకు వచ్చిన తర్వా తనే ఎల్లండి. ఆడ హైదరాబాదులో ఆటోల్లోనో, రిక్సాల్లోనో ఎల్ల కండి. ఆడ బాగా మోసం జేస్తారంట. జాగరత్తగా ఎల్లి, పోతానే, జాబు ముక్క రాయండ్రీ నాయనా. ఏమ్మా - లచ్చిందేవీ - ఆరోగ్గం జాగర్త. ఆడిని బాగ సూసుకొని నౌకరీ సంపాయించుకోండి' ముస లాయన కళ్ళల్లో నీళ్ళు కుక్కుకుంటూ సెబతా వుండాడు. నాకు గూడ భలే ఏడుపొచ్చింది. ఇన్నాళ్ళూ నేనూ, అప్పిరెడ్డి ఒకటే మాట, ఒకటే బాట అని పెరిగినాము. ఈబొద్దు ఈయప్ప పెళ్ళాం మాటలిని హైదరాబాదుకు పయనం కట్టినాడు. అంతా ఆ తిరుపతి దేవుడే దిక్కు. బస్సు సరిగ్గా ఐదు గంటలకు కదిలింది పీలేరు బస్టాండులో.

నా కళ్ళల్లో నీళ్ళు తుడుసుకొంటూ టాటా సెప్పినాను.

☆ ☆ ☆

తెల్లవారుతూనే ఆరుగంటలకు చేరింది హైదరాబాదు ఆ పీలేటి బస్సు. ఎనిమిది గంటలదాకా బస్టాండులో లచ్చిందేవి మావ రామి రెడ్డి కోసరం సూసినారు. గానీ ఆయప్ప సెప్పిన టయానికి రానే లేదు. ఏదయినా పనుండి రాలేదేమోనని జోబీలోంచి ఆయప్ప అడ్రస్సు తీసుకొన్నాడు. ఎస్ఆర్‌టి 20-3, సనత్‌నగర్ అని వ్రాసి నారు దాంట్లో. ఆటోలో పోతే చాలా డబ్బులు తీసుకొంటారు అని బస్సు నెంబరు కనుక్కొని బస్సులో ఎక్కి కూర్చొన్నారు. సామా న్లన్నీ మోసుకొని కండక్టరు చీకాకుగా వీళ్ళ వరకే చూస్తున్నాడు.

'కిదర్ జానా?'

'బాస అర్థం గాదండీ. తెలుగులో సెప్పండి'

''తెలుగు నై జాన్‌తే హమ్ ఆప్ కిదర్ జానా' అని గట్టిగా అరి చాడు ఆ వుర్దూ కండక్టరు.

లచ్చిందేవికి సానా ఆశ్చర్యం వేసింది. హైదరాబాదు ఆంధ్రులకు రాజధాని. తెలుగు రాదంటాడేందబ్బా ఈయప్ప పెద్ద కండక్టరు అని అనుకొంది.

'ఎక్కడికి పోతుంద్రు?' అని అడుగుతున్నాడు ఆయన అన్నాడొక సానుభూతి ప్రయాణీకుడు.

'ఓ - అదా - మేము సనత్‌నగరంకు పోవల్లండీ' అని అడ్రస్సు వున్న కాగితం చూపించాడు అప్పిరెడ్డి.

రెండు టిక్కెట్లు కొని జోబీలో దోపాడు. సనత్‌నగర్ పోలీసు స్టేషన్ దగ్గర దిగి ఆళ్ళనూ, ఈళ్ళనూ అడిగి లచ్చిందేవి మావయ్య ఇల్లు కనుక్కొన్నారు. 'సెప్పిన టయ్యానికి బస్టాండుకు రాలేదేమి మామా?' అని నిష్ఠూరం జేసింది లచ్చిందేవి మామను.

'రాత్రి మూడవ సిఫ్టులో పంజేసి మెలుకవ రాలేదు లచ్చిమీ. అదో వచ్చినారు. సంతోషం. రండి కాళ్ళూ, సేతులూ కడుక్కోని కాపీ త్రాగండి. హోటల్‌లో కెళ్ళి నాష్టా పట్టుకొస్తాను' అని రామిరెడ్డి బయటకు సైకలేసుకొని ఉరికాడు.

☆☆☆

రెండు రోజులు గడచాయి.

ఈ రెండు రోజులూ నగర వాతావరణం వింతగా తోస్తోంది అప్పిరెడ్డికి, లచ్చిందేవికి. ఎవ్వరెవ్వరి హడావుడిలో వాళ్ళు ఆదరాబాదరాగా పరుగెడుతున్నారు హైదరాబాదులో. ఇల్లు వదిలి ఎక్కడికయినా పోదామంటే అడ్రస్సులు తెలిసి సావదాయె. బస్సులు శబ్దాలు, ఫ్యాక్టరీల సైరన్లు, రోడ్లంతా దుమ్ము, పొగ. పరిశుభ్రమైన గాలి దొరకదాయె. ముక్కుల పీలిస్తే కంపు వాసన. ఇరుకిరుకు ఇళ్ళు, రేకుల షెడ్డులో తల వేడికి మాడిపోతా వుంది. సరిగ్గా నీళ్ళు కుళాయిల్లో రావడం లేదు. తెల్లవారు జామున నీళ్ళు పట్టుకొంటే మళ్ళీ రేపే వచ్చేది కుళాయిల్లో నీళ్లు.

'సిటీ అంటే ఏమో అనుకుంటాం గానీ ఇంత కట్టముంటుం దన్పించలేదే లచ్చిమీ' అన్నాడు అప్పిరెడ్డి.

'నాకూ అట్లానే అన్పిస్తా వుండాది' అంది లచ్చిందేవి.

వారం రోజులు ఆగినాక రామిరెడ్డి జీడిమెట్లలో ఓ కెమికల్ ఫ్యాక్టరీలో వర్కరుగా చేర్చించినాడు అప్పిరెడ్డిని. జీతం నెలకు వెయ్యి రూపాయలు. ఆరు నెలలు దాటితే పర్మినెంటు చేస్తే జీతం పెంచుతామన్నారు. ప్రక్క సందులో ఓ చిన్న ఇల్లు రేకుల షెడ్డు ఖాళీ అయితే అందులో కాపురం పెట్టించినాడు రామిరెడ్డి. నెలకు కిరాయి ఆరు వందలు. ఉద్యోగం దొరికిందని లచ్చిందేవికి చాలా సంతోషం అయింది. మొదటి రోజు ఫ్యాక్టరీకి పోయినోడు స్పృహ తప్పినట్లయి ఇంటికి వచ్చినాడు అప్పిరెడ్డి.

'ఏం ఉద్యోగంరా రాంరెడ్డి. ముక్కులంతా మంట. గాటు, దుర్వాసన. చేయికి తగిలితే చాలు చెయ్యి మండిపోతా వుండాది. ముఖమంతా మంటపెట్టినట్టు ఒకటే మంట. ఆడుండే వాళ్ళు బాగా జాగర్తగా డూటీ సేసుకోవాలని సెప్పినారు. క్షయరోగం వచ్చి జనాలు సచ్చిపోయినారంట. ఈ ఉద్యోగం చాలా కట్టంరా నాయనా' అని అంగలార్చాడు రెడ్డి.

'ఒరే అప్పిగా సిన్నసిన్న ఉద్యోగాలు చేసి పెద్ద దనవంతులయినార్రా నాయనా ఈ నగరంలో. మొదట్లో కట్టాలు వుంటాయి. తప్పవు గదా - బరించాలి సామీ' అన్నాడు రామిరెడ్డి.

ఒకనెల తర్వాత మొదటి జీతం అందుకొన్నాడు అప్పిరెడ్డి. గానీ మనసంతా ఏం బాగాలేదు. ఈ నెల రోజుల్లోనూ పెళ్ళాం మొగుడూ బాగా సిక్కిపోయినారు. నల్లగా కందెనలాగా మారిపోయినారు. పైసాలేనిదే ఒక క్షణంగూడ ముందుకు జరగడం లేదు. అంతా వందల వందలతోనే పని. నూరు రూపాయల నోటు క్షణంలో రాం. ఒక్క రోజు సాయంత్రం రాంరెడ్డితో తెగతెంపులు చేసుకొని మళ్ళీ ఇంటికి బయలుదేరాలనుకొన్నారు లచ్చిందేవి, అప్పిరెడ్డీనూ.

'ఆలోచించుకో లచ్చిమీ' - సుభమా అని హైదరాబాదుకు వచ్చి నెల రోజుల్లో ఇంటికి ఏం మొగం బెట్టుకొని ఎలతారు? ఆళ్ళకు ఏం మాటని సెబతారు? వూర్లో వాళ్ళు వుమ్మెయ్యరా? వాళ్ళు నవ్వుకుంటే మన గవమానం గాదా? ఓ యబ్బ - భలే డేరుగా సీటికి పోయినారు పెళ్ళాం మొగుడూ - మళ్ళీ వాపసు వచ్చినారు అని జనాలంతా మాట్లాడుకోరా?' అన్నాడు రామిరెడ్డి.

అయినా ససేమిరా ఇనకుండా మళ్ళీ పీలేటి బస్సుకు పయనం కట్టినారు భార్యాభర్తలు ఇద్దరూనూ.

☆☆☆

తెల్లారి ఎనిమిది గంటలయింది బస్సు పీలేటికి చేరుకొనే సరికి. సెప్పా పెట్టకుండా వూరికి బయలుదేరినారు గాబట్టి బస్టాండులో ఎవ్వరూ లేరు తెలిసినోళ్ళు. పీలేరులో ఒక సాయిబూది గుర్రబ్బం

అర్జున్ 'మంజు నాథుడు'

అన్నమయ్య ఆంధ్రాలో హిట్టయ్యింది కదా, మరి కర్నాటకలో మంజునాథుడు హిట్టవ్వడమా! అదీ ఒకే దర్శకుడే అయితే? అని కాదనుకోండి. కానీ కర్నాటకలో శివభక్తుని కథతో 'మంజునాథ' చిత్రాన్ని కన్నడంలో రాఘవేంద్రరావు, భారవి కాంబినేషన్‌లో ఆరంభమైంది. 12 పాటలతో హంసలేఖ రెడీ అయితే, హీరో హీరోయిన్లుగా అర్జున్, సౌందర్య నటిస్తున్నారు. మరో ఇద్దరు హీరోలూ నటిస్తున్నారీ చిత్రంలో. మొత్తానికి మంజునాథుడు భారీ చిత్రం కానున్నది.

డిని మాట్లాడుకొని ఇంటికి సేరినారు.

అందరికీ ఇసిత్రము, ఇస్మయమై పోయింది. జనాలంతా ఏదో వూరికి క్రొత్త వాళ్ళు వచ్చినట్లు ముక్కుమీద ఏలేసుకుని సూస్తా వుండారు.

'ఏమన్నా - బాగుండావా - ఏమమ్మీ - బాగా సిక్కిపోతివే - ఏం సిన్నాయనా - నీ ఉద్యోగం బాగుండాదా' అని తలొక్క రీతులా కుశల ప్రశ్నలు వేస్తా వుండారు.

జవాబులు సెప్పకుండా నవ్వు ముఖంతో అందరినీ పల్కరించి

జంట్స్‌తో కష్టమే!

అంది అక్షయ్ మార్క్ రవీనా! 'ఈ మార్కుతో చచ్చే నరకం అనుభవించా! నా మేరేజ్ కోసం ఎప్పుడా అని ఎదురు చూసిన వాళ్లు మరి కొంత కాలం ఆగాల్సిందే -' అని కూడా చెప్పింది. 'ఇప్పుడు నా దృష్టి అంతా పూర్తిగా సినిమాల మీదే!' (ఛాన్సు లెవరిస్తున్నారని అమ్మడూ!) ఛాన్స్‌లు వచ్చినా, రాకపోయినా రవీనా ఇప్పటికే ఆర్.టి. ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ కింద టివీ ప్రోగ్రామ్‌లు తీస్తోంది. వాళ్ల సొంతమేనట ఈ బ్యానర్. సోదరుడు రాజీవ్‌తో, రవీనా భాగ స్వామ్యం కూడా ఉందీ బ్యానర్ లో. సో ఆఖరికి టీవీలో పరీక్షించుకుంటోంది తన అదృష్టాన్ని!

ఇల్లు సేరేసరికి ప్రానం లేచినట్టయింది లచ్చిందేవికి, అప్పిరెడ్డికి. ఇంటికెళ్ళగానే అప్పిరెడ్డికి కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరిగినాయి. అంతలోనే నేనుగూడ అక్కడికి చేరుకొన్నాను. నన్ను చూస్తానే 'రేయ్ - సామిరెడ్డీ' అని బాగా ఆలింగనం చేసుకొని ఏడ్చేసినాడు అప్పిరెడ్డి.

'ఛా - వూర్కో - పిల్లోడి మాదిరి ఏడ్చేది. స్నానం చేసి అన్నం తినండి మల్ల మాట్లాడుకొందాం' అన్నాను నేను.

☆☆☆

ఆ సాయంత్రం హైదరాబాదులో జరిగిన పైకత అంతా సినిమా రీలులా సెప్పినాడు అప్పిరెడ్డి అందరినీ అరుగుమీద కూర్చోబెట్టుకొని. మేమంతా పెద్దగా విన్నాము ఆయప్ప సెప్పేదంతా. నా కయితే మనసు చాలా బేజారు అయిపోయినాది. 'మన పల్లె పల్లే. వూరుగాని వూర్లో కుక్కసావులేగాదా' అన్నాను నేను.

'నువ్వు సెప్పింది నిజంరా సామిరెడ్డి. నాయనా - హైదరాబాదులో ఉద్యోగం జేసుకొని దర్జాగా బ్రతకచ్చు అనుకున్నాను గానీ, ఆడికెళ్ళినాక తెలిసింది నేను నిజంగా ఏమి బోగొట్టుకున్నానో. నా నాయన లేడు నాకు ధయిర్నం జెప్పడానికి. నా తల్లి లేదు నా బాగోగులు చూసుకోవడానికి. నా స్నేహితులు లేరు నన్ను పల్కరించడానికి. రేయ్ - సామిరెడ్డీ - నన్ను సెమించరా - నిన్ను పొరబాటున ఏమేమో అన్నాను. మనూర్లో వున్న పెశాంతత, మంచి గాలి, ఆరోగ్యం ఆడ దొరకతా వుండాదా? బస్సులు - ఆటోలు - ఇమానాలు - రైల్లు - రిక్షాలు - ఫ్యాక్టరీలు, శబ్దాలు, మోతలు, పొగ, దుమ్ము, దూళి, ముక్కుల నిండా గ్యాసు కంపు - వూపిరితిత్తుల నిండా నల్లి పొగలు - కంటికి మంచి కునుకు లేకపాయె. కడుపుకింత మంచి తిండి లేకపాయె. దోమలు, పందులు, కంపు, సెగ - మనసుకు సంతోషమే లేకపాయె. క్షణం తీరికుండదు ఆడ జనాలకు. పిల్లోల్లు, పెద్దోల్లు, ముసలోల్లు, ముతకోల్లు - పరిగెడతానే వుంటారు. మాట్లాడుకునే తీరికే లేదు. మన రచ్చబండ దగ్గర సూడు జనం - ఎంత కుశాలగా మాట్లాడుకుంటారో. అది అక్కడ లేనేలేదు. ఒకరి గురించి ద్యాసే లేదు. నువ్వు తిన్నావా - త్రాగినావా - సచ్చినావా - బతికినావా - అని అడిగే దిక్కేలేదు.

నేనొకటి సెప్పాల్నా మీకు - నా కల్లు తెరిపించినార్రా బగమంతుడు. మనూర్లో వున్న పేమ, ఇశ్వాసం, ఆనందం ఇంకెక్కడా దొరకదురా - అందుకే జన్మబూమి, తల్లి ఋణం ఎప్పటికీ తీర్చుకోలేము.

మామిడికాయల తోపుల్లోకెళ్ళి మామిడికాయలు కోసి, ఉప్పు, కారం ఏసుకోని తినేది, ఎలక్కాయల సెట్టు ఎక్కి ఎలక్కాయలు కోసుకుని బెల్లం వేసుకొని తినేది. రేగిపళ్ళు, నేరేడుపళ్ళు, సెనక్కాయలు సేన్లలో పెరుక్కోని వుడకబెట్టుకొని తినేది. సెరకు తోటల్లో సెరకు గడలు వొంచి తినేది. తలకోన తిరనాలకు పొయ్యేది, బారతాలకు పోయి సూసేది, హరికతలినేది, వూరవతల మన బాహుదా నదిలో ఈతకొట్టేది. అక్కడ సేపలు పట్టుకొనేది, టెంకాయ సెట్లు ఎక్కి టెంకాయలు పగలుగొట్టుకొని తినేది - ఇవన్నీ ఆడ ఆ సీటిలో ఏలు, లక్షలు పోసినా దొరుకుతాయా సామిరెడ్డీ - ఇక్కడ గొడ్డూ, గోదా సూసుకోని, నా బూమిని సేద్యం చేసుకొని, నా నాయన్ను, అమ్మను కాపాడుకోని, మారాజులా బతకతా. ఈ రెడ్డి ఒకరికి పెట్టేదే గానీ, ఒకరిని 'దేహీ' అని సెయ్యిసాపి అడగడం మన జాతకంలో లేదు. నా తల్లినీ, నా జన్మబూమిని వదలి ఎక్కడికీ పోనురా' అని నన్ను గట్టిగా పట్టుకొని ఆలింగనం సేసుకొని ఏడుత్తావుంటే నా కళ్ళల్లో గూడా నీళ్ళు బయటికి దిగినాయి.